ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 14.09.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ సంస్థాన విమోచనానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రదర్శించిన దార్శనికత, దేశాన్ని ఏకీకృతం చేయడంలో పటేల్ చేసిన కృషి నిరూపమానమైనదని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.

2. దేశాభివృద్ధిలో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నారని, మహిళల భాగస్వామ్యం వల్ల భారత్ ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా వర్ధిల్లుతోందని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు.

3. దేశంలో పర్యాటక రంగానికి తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు.

4. తెలంగాణలో రాగల 24 గంటల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

కిషన్ రెడ్డి

హైదరాబాద్ సంస్థాన విమోచనానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రదర్శించిన దార్శనికత, దేశాన్ని ఏకీకృతం చేయడంలో పటేల్ చేసిన కృషి నిరూపమానమైనదని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. హైదరాబాద్ సంస్థాన విమోచనకు సంబంధించి పునర్ అభివృద్ధి చేసిన డిజిటల్ గ్యాలరీ, 3డీ వర్చువల్ మ్యూజియంను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఈ సాయంత్రం సికింద్రాబాద్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశసమైక్యతకు, సమగ్రతకు సర్దార్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమైనవని అన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లోని విమోచన

దినోత్సవ ఫొటో ఎగ్జిబిషన్ లో హైదరాబాద్ చరిత్రపై ఏర్పాటు చేసిన ఈ వర్చువల్ ఎగ్జిబిషన్ సందర్శకులను ఆకట్టుకుంటోంది. ఈ ఎగ్జిబిషన్ ను హైదరాబాద్ లోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఏర్పాటు చేసింది. సాలార్ జంగ్ మ్యూజియం, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సహకారంతో నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియమ్స్ దీనిని అభివృద్ధి చేసింది. ఈ గ్యాలరీలో హైదరాబాద్ చరిత్ర, నిజాం పరిపాలన, ఆనాటి సాంఘిక ఆర్థిక పరిస్థితులు, జాతీయ భావజాల వ్యాప్తి, హైదరాబాద్ సంక్షోభం, ఆపరేషన్ పోలో, భారత యూనియన్ లోకి హైదరాబాద్ సంస్థానాన్ని మిళితం చేయడానికి సంబంధించిన ఛాయ చిత్రాలు ఉన్నాయి.

బైట్ – గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

Press note

లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా

దేశాభివృద్ధిలో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నారని , మహిళల భాగస్వామ్యం వల్ల భారత్ ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా వర్ధిల్లుతోందని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. తిరుపతిలో రెండు రోజుల పాటు జరిగే జాతీయ మహిళా సాధికారిత సదస్సును ఆయన ఈ రోజు ప్రారంభించారు. దేశంలో వివిధ రాష్ట్రాలకు చెందిన 190 మంది మహిళా ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. వికసిత్ భారత్ సాకారంలో మహిళా మణుల పాత్ర ముఖ్యమైనదని , చట్టసభల్లో మహిళల

పాత్ర కీలకంగా ఉండటం శుభ పరిణామం అని ఆయన అన్నారు. రాజకీయంగా , ఆర్థికంగా మహిళలు మరింత బలోపేతం కావాలని ఆయన ఆకాంక్షించారు. మహిళలను గౌరవించడం, సామాజిక బాధ్యత అని, ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను స్వీకరించి మహిళలు ఆర్థిక పరిపుష్టిని సాధించాలని రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ అన్నారు.

బైట్ – హరివంశ్ నారాయణ్

Desk

మంత్రి జూపల్లి కృష్ణారావు

దేశంలో పర్యాటక రంగానికి తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ లోని అక్షయ్ ఫైనాన్స్ సెంటర్ లో తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్, ఇండస్ట్రీ ఆధ్వర్యంలో జరిగిన సౌత్ ఇండియా వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ సదస్సులో మంత్రి పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఈవెంట్స్ ఇండస్ట్రీ కీలక పాత్ర పోషిస్తోందని, విదేశాలకు వెళ్లకుండానే తెలంగాణను డెస్టినేషన్ వెడ్డింగ్స్ కు అద్భుతమైన కేంద్రంగా మార్చవచ్చని.. మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో పర్యాటక ప్రదేశాలు , చారిత్రక కట్టడాలు ఎన్నో ఉన్నాయని , తెలంగాణ చారిత్రక , సాంస్కృతిక కళావైభవం సమోన్నతమైనదని ఆయన అన్నారు.

Desk

రాష్ట్రం-హిందీ దివాస్

హిందీ అనేది కేవలం ఒక భాష మాత్రమే కాదని , దేశ ఘన వారసత్వ విలువలకు గుర్తింపునకు శక్తివంతమైన మాధ్యమం అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ రోజు హిందీ దివాస్ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

హిందీ భాష దేశ సమగ్రతకు బలమైన పునాదిగా నిలుస్తోందని , దేశ భాషల్లో హిందీకి చెక్కు చెదరదని స్థానం ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడు , ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రదేశ్ లింగ్విస్టిక్ మైనార్టీ సెల్ , తెలంగాణ హిందీ జర్నలిస్ట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన హిందీ దివాస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 1949లో భారత రాజ్యాంగ సభ హిందీని దేశ అధికార భాషగా ప్రకటించిందని, దేశం నలుదిక్కుల ఉన్న కోట్లాదిమంది భారతీయులను కలిపే వారధిగా హిందీ భాష నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేణు గోపాల్ రావు , ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ , రాష్ట్ర ప్రణాళిక సంఘం

అధ్యక్షుడు చిన్నారెడ్డి, సీపీఐ నాయకుడు చాడ వెంకట్ రెడ్డి పలువురు కార్పొరేషన్ ఛైర్మన్లు పాల్గొన్నారు.

desk

ఎంపీ చామల

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రూప్-1 ఉద్యోగాలు ఎవరికి రాకుండా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారకరామారావు అడ్డుకుంటున్నారని ఎంపీ చామల కిరణ్ విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం గ్రూప్-1 అభ్యర్థుల.. మనోభావాలను దెబ్బతీయడం సమంజసం కాదని ఆయన అన్నారు. అలాగే గ్రూప్-1 పరీక్షపై బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రభుత్వ వ్యతిరేక ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నానని, గ్రూప్-1 అభ్యర్థులకు న్యాయం చేస్తామని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రియాజ్ పేర్కొన్నారు. హైకోర్టు తీర్పునకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఆయన అన్నారు.

Desk

**బూర్గుల వర్ధంతి:**

ఈ రోజు హైదరాబాద్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. బూర్గుల రామకృష్ణారావుకు ప్రజల పట్ల ఉన్న నిబద్ధత నేటి తరానికి ఆదర్శమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆయన రాష్ట్రానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. హైదరాబాద్ లిబర్టీ క్రాస్ రోడ్డులోని బూర్గుల రామకృష్ణా రావు విగ్రహానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పొన్నం ప్రభాకర్, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రామచంద్ర రావు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.

–డెస్క్

నాగార్జున సాగర్

కృష్ణా నదిలో వరద ఉధృతి కొనసాగుతుండడంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్లు ఎత్తి అధికారులు నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ నుంచి దాదాపు 2లక్షల 41 వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా.. క్రస్ట్ గేట్ల ద్వారా,

విద్యుత్ ఉత్పత్తి కోసం దాదాపు 3 లక్షల 23 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల అవుతోంది. వ్యవసాయ అవసరాల కోసం కుడి, ఎడమ కాలువల ద్వారా నీటి పారుదల కొనసాగుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 588.60 అడుగులకు చేరింది.

పీటీసీ నల్లగొండ జిల్లా

వాతావరణం

తెలంగాణలో రాగల 24 గంటల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్,యాదాద్రి భువనగిరి జిల్లాలకు ఆరంజ్ఎలర్ట్ ను ఖమ్మం,వరంగల్,మెదక్, కరీంనగర్,నల్గొండ, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలకు ఎల్లో ఎలర్ట్ జారీ చేసింది.

desk

ఫీజు రియంబర్స్ మెంట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు కళాశాలల ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని, మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా

కళాశాల యాజమాన్యాలు, రియంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు చేసినా.. పట్టించుకోలేదని దాదాపు 13 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని ఆయన అన్నారు. విద్యాశాఖను పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంలో వెంటనే స్పందించి.. కళాశాలలకు, విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని కోరారు. కాగా, ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబుతో జరిగిన చర్చలు విఫలమయ్యాయని ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇన్స్టిట్యూషన్స్ వెల్లడించింది. దీంతో రేపటి నుంచి ఇంజనీరింగ్ కళాశాలలు, ఈనెల 16వ తేదీ నుంచి డిగ్రీ పీజీ కళాశాలల బందుకు ఈ ఫెడరేషన్ పిలుపునిచ్చింది.

Desk